క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనీల్‌కుమార్ సింఘాల్, జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. టీటీడీ అధికారులు లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

జంగం కులస్తులు ఏకం కావాలి



మాట్లాడుతున్న రామబ్రహ్మం

తిరుపతి కల్చరల్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జంగం కులస్తులు ఏకమై రాజకీయ గుర్తింపు, హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని జంగం దేవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.రామబ్రహ్మం తెలిపారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. జంగమ కులవృత్తికి ఆదరణ కరువైందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జంగం కులస్తులను చైతన్యపరచడానికి నియోజకవర్గాల కన్వీనర్లను ఎంపిక చేసినట్టు చెప్పారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్‌గా బాబ్జీ, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం సాంబశివరావు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్‌గా వి.చంద్రశేఖర్‌ను నియమించినట్లు తెలిపారు.

రేపు స్టాటిస్టికల్ డేటా సైన్స్ భవనం ప్రారంభం

తిరుపతి కల్చరల్: నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో పద్మావతి మహిళా వర్సిటీ వద్ద ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబులిటీ అండ్ స్టాటిస్టికల్ డేటా సైన్స్ సెంటర్ భవనాన్ని ఈ నెల 17న ప్రారంభిస్తున్నట్లు ఐఎస్‌పీఎస్ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తమ సంస్థ ద్వారా టీటీడీలో సుదర్శనం టోకెన్లు, క్యూలైన్ల ప్రతిపాదన అమలుకు సహకారం అందించామన్నారు. కాలానికి అనుగుణంగా విద్యలో డేటా సైన్స్ అనివార్యమన్నారు. ఈ పరిస్థితుల్లో నూతన అప్లికేషన్స్‌ను నేర్పించాలనే ఉద్దేశంతో ఈ సెంటర్‌ను ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా పీజీ డిప్లొమా, ఎమ్మెస్సీ, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు కూడా పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ కోర్సులను అందుబాటులో ఉంచామని తెలిపారు. జూన్ నుంచి ఆరంభమయ్యే ఈ కోర్సులను ఆసక్తి గల విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ముస్లింలు ఓటు హక్కు పొందాలి



మాట్లాడుతున్న ముస్లిం జేఏసీ అధ్యక్షుడు కేఎస్.ముర్తూజా

తిరుపతి కల్చరల్: తిరుపతి ప్రాంతంలోని ముస్లింలు అందరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని ముస్లిం జేఏసీ నేత కేఎస్.ముర్తూజా పిలుపునిచ్చారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తిరుపతిలోని మసీదు ప్రాంతాల్లో తాము చేపట్టిన పర్యటనలో ఓటు హక్కు అర్హత ఉన్న చాలా మంది ఇంకా పేర్లు నమోదు చేసుకోలేదని తెలిసిందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తిరుపతి ప్రాంతంలోని ముస్లింలు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు ఇంకా సమయం ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతులు, యువకులు ఈ–సేవ కేంద్రాల్లో, ఫారం –6 లేదా, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అబ్దుల్‌మజీద్ పటేల్, ఎస్.ఇస్మాయిల్, రఫీ, ఎస్.జావిద్, హరుణ్‌బాషా, జాఫర్‌బాషా, అమీర్ బాషా, షాధిక్, షఫీ, షరీఫ్ పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి



సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

తిరుచానూరు(చంద్రగిరి): మహిళలు స్వశక్తితో ఎదగాలని డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, జిల్లా మేనేజర్ ఫర్హానా తెలిపారు. తిరుచానూరు రోడ్డులోని మహిళా ప్రాంగణంలో గురువారం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద మహిళలకు టైలరింగ్‌పై ఇస్తున్న శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ మహిళలు స్వయంకృషితో ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. వాటితో ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కోర్సుల్లో భాగంగా డ్రైవింగ్, బ్యూటీషియన్ కోర్సులను ప్రారంభించా రు. జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి లోకనాథం పాల్గొన్నారు.

మఠం భూమిలో ఆక్రమణల తొలగింపు

తిరుపతి కల్చరల్: తుమ్మలగుంటలోని హథీరాంజీ మఠం భూమిలోని అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలను మఠం ఫిట్ పర్సన్ కె.రమేష్ నాయుడు సూచనల మేరకు రెవెన్యూ అధికారులు గురువారం తొలగించారు. తిరుపతి ఆర్డీవో నిశాంత్‌రెడ్డి, తహసీల్దార్ మహబూబ్ చాంద్, మఠం సిబ్బంది సీతారామయ్య, మునివెంకటేష్, మధు పాల్గొన్నారు.

ఆదరించి అభివృద్ధికి సహకరించండి

- ఎస్‌ఎంఆర్ ఉద్యోగులకు అండగా ఉంటాం
- ఐటీ కంపెనీలతో యువతకు ఉద్యోగ అవకాశాలు
- తిరుపతి వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త భూమన అభినయ్‌రెడ్డి



మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి సిటీ : రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించి తిరుపతి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయ కర్త, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. ఆయన గురువారం ఎస్వీయూలో పనిచేసే ఎస్‌ఎంఆర్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని ఎస్‌ఎంఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి మంచి రోజులు తీసుకువస్తామన్నారు. తిరుపతిని మరింత అభివృద్ధి పథంలో నడపడానికి అందరి మద్దతు కావాలని విన్నవించారు. నాలుగేళ్ల క్రితం తిరుపతి ఎలా ఉండేదో.. ఇప్పుడు ఎలా ఉందో పెద్ద మనస్సుతో ఆలోచించాలని కోరారు. పనితీరును చూసి వైఎస్సార్ సీపీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ప్రజల అండ ఉంటే ఎన్ని అడ్డంకులు వచ్చినా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ఇప్పటికే 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చామని, మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నగరంలో ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఉంటామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో తిరుపతికి ఐటీ కంపెనీలు తీసుకొచ్చి స్థానిక యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే శానిటేషన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచి ఇండోర్ నగరాన్ని దాటి నగరాన్ని నెంబర్ వన్ ర్యాంకులో నిలబెడతామని విశ్వాసం వ్యక్తం చేశారు. 4000 సీసీ కెమెరాలు అమర్చి క్రైమ్ ఫ్రీ సిటీగా మారుస్తామని చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, ఎస్వీయూ ఎస్‌ఎంఆర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకేపాటి శివానందరెడ్డి, ప్రొఫెసర్ రెడ్డిభాస్కరరెడ్డి, టీచింగ్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ ఐఎస్ కిషోర్, పద్మనాభం, గౌరి, హరి, తులసి, గంగారాం, పెద్ద సంఖ్యలో వర్సిటీ ఎస్‌ఎంఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



అభినయ్‌రెడ్డిని సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణులు

వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటాం

తిరుపతి మంగళం : గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుపతి నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా ఉంటమని విశ్వబ్రాహ్మణులు, ట్యాక్సీ యూనియన్ నాయకులు తెలిపారు. తిరుపతి నగరంలో గురువారం విశ్వబ్రాహ్మణుల సంఘం నేత నాగేశ్వరరావు, ట్యాక్సీ యూనియన్ నాయకుడు తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ అభివృద్ధికి బాటలు వేసే నాయకులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. గత 40 ఏళ్లలో తిరుపతిలో ఇంతగా అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోరారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎస్వీయూ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేస్తున్న కళాశాల అధికారులు, కంపెనీ ప్రతినిధులు

తిరుపతి సిటీ : ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై నట్టు ప్రిన్సిపాల్ ఆర్వీఎస్ సత్యనారాయణ తెలిపారు. ప్రముఖ గ్లోరీ గ్లోబల్ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూల్లో సీఎస్ఈ విభాగం నుంచి ఆరుగురు విద్యార్థులు, ఈసీఈ నుంచి ఒక విద్యార్థి ఎంపికయ్యారని తెలిపారు. వారికి ఏడాదికి రూ.4 లక్షల ప్యాకేజీ చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసి అభినందించారు. శ్రీగిరి సీతారామరాజు, ఆచార్య శ్రీమురళి, శివ పాల్గొన్నారు.

రుయాకు వీల్ చైర్లు వితరణ



వీల్ చైర్లు అందజేస్తున్న లక్ష్మీపతిరెడ్డి

తిరుపతి తుడా: రుయా ఆస్పత్రికి వచ్చే పేద రోగుల సౌకర్యార్థం ఏపీఎంఎస్ఐడీసీ తిరుపతి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లక్ష్మీపతి రెడ్డి తన తండ్రి జయరామిరెడ్డి జ్ఞాపకార్థం రూ.లక్ష విలువైన 10 వీల్ చైర్లు వితరణ చేశారు. వాటిని రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభుకు అందజేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు మాట్లాడుతూ రుయా ఆస్పత్రికి రోజూ వందల సంఖ్యలో రోగులు వస్తుంటారని తెలిపారు. అత్యవసర విభాగం వద్ద రోగులకు వీల్ చైర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రుయాలో వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మా నాయక్, ఏడీ రత్నరాజు, డిప్యూటీ ఆర్ఎంవో రవికుమార్, కార్యాలయ సిబ్బంది రాజా, వరప్రసాద్, ఉమామహేశ్వరరావు, చిరంజీవి, ప్రకాష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రాయలసీమకు తీవ్ర అన్యాయం



మాట్లాడుతున్న కూరపాటి సురేష్

తిరుపతి కల్చరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి గురించిపట్టించుకోకుండా అన్యాయం చేస్తోందని ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కూరపాటి సురేష్‌బాబు విమర్శించారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాయలసీమ పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని, ఇందుకు నిదర్శనం అనంతపురం జిల్లా ఇప్పటికే సగం ఏడారిగా మారిపోవడమేనన్నారు. దశాబ్దాల కాలంగా రాయలసీమ ప్రాంతానికి న్యాయం జరగకపోవడం బాధాకరమన్నారు. దేశంలో సుమారు 500 నదులు ఉంటే కృష్ణానది జలాలపై మాత్రమే ఆంక్షలు ఉన్నాయన్నారు. ఫలితంగా రాయలసీమకు నీరు అందే పరిస్థితి లేదన్నారు. త్వరలో ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో రాయలసీమ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా నడవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ప్రత్యేక రాయలసీమ సాధన సమితి ప్రతినిధులు అబ్దుల్ రఫీ, నాగరాజ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

ఈఎస్ఐ వైద్య శిబిరానికి విశేష స్పందన

తిరుపతి రూరల్: తిరుపతి నగరంలోని ఈఎస్ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో టీటీడీ అగరుబత్తి తయారీ కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈఎస్ఐ కార్పొరేషన్ 73వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో 110కి పైగా ఈఎస్ఐ కార్డుదారులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఆర్ఎంవో డాక్టర్లు ఏపీఎస్ ప్రసాద్, చందన, అస్టిన్‌రాజు, స్వప్నమంజరి పాల్గొన్నారు.

ఘనంగా క్షత్రియ భవన నిర్మాణానికి భూమి పూజ

తిరుపతి కల్చరల్: తిరుచానూరు జాతీయ రహదారి, తూకివాకం వద్ద గురువారం క్షత్రియ భవనం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, దేవయాని వర్సిటీ వీసీ శ్యామరాజు, ఆలిండియా క్షత్రియ సంఘం ఫెడరేషన్ చైర్మన్ గిరిరాజు, టీటీడీ బోర్డు సభ్యుడు గాదిరాజు వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రీయ క్షత్రియ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బలరామరాజు మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరం తిరుపతికి వచ్చే అన్ని కులాల భక్తులకు సౌకర్యం కల్పించేందుకు భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అతిథులు మాట్లాడుతూ క్షత్రియ సంఘం ఐక్యతతో దేన్నైనా సాధించవచ్చని, క్షత్రియుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇక్కడ అతిథి భవనం, నిరుద్యోగులకు స్కిల్ సెంటర్, భక్తులకు పలు సౌకర్యాలు కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల అధినేత అశోక్‌రాజు, శివరామరాజు, ఎమ్మెల్సీ రఘువర్మ, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు, క్షత్రియ ఫెడరేషన్ చైర్మన్ వెంకటపతి రాజు, రమేష్‌రాజు, మోహన్‌రాజు, రఘుపతి పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న క్షత్రియ సంఘం ప్రతినిధులు

జూనియర్ డాక్టర్ల నిరసన

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆస్పత్రిలో హౌస్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు నిరసనకు దిగారు. గడిచిన 5 నెలలుగా నెల వారి స్టయిఫండ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారు గురువారం విధులను బహిష్కరించి రుయా పరిపాలనా భవనం ముందు ఆందోళన చేశారు. సకాలంలో యూనిట్ హెడ్స్, ఆయా విభాగాధిపతులు స్టయిఫండ్‌కు రెకమండ్ చేయకపోవడం తోనే క్లర్క్ సెప్టెంబర్ నెల నుంచి బిల్లులు పెట్టలేదని సమాచారం.

కళా వైభవం.. సంగీత, నృత్యోత్సవం



మోహినీ అట్టంను ప్రదర్శిస్తున్న కేరళ కళాకారులు



కళాకారుల భక్త ప్రహ్లాద యక్షగాన నృత్యం

తిరుపతి కల్చరల్: దక్షిణ భారత సంగీత, నృత్యోత్సవాల్లో భాగంగా రెండో రోజు మహతిలో కళాకారులు ప్రదర్శించిన సంగీత, నృత్యాభినయాలు కళా వైభవోత్సవాన్ని ఆవిష్కరించాయి. చెన్నై డాక్టర్ జె.జయలలిత మ్యూజిక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు నాదస్వరం, వీణ, వయోలిన్, మృదంగం, కంజీరా తదితర వాయిద్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. కేరళ త్రిసూర్‌కు చెందిన కౌస్తుభం డ్యాన్స్ అకాడమీ కళాకారుల మోహినీ అట్టం ఆకట్టుకుంది. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల మృదంగ విభాగాధిపతి ఎం.సుధాకర్ శిష్య బృందం లయ విన్యాసం శ్రవణానందకరంగా సాగింది. కళాశాల గాత్ర విభాగాధిపతి శబరిగిరీష్ శిష్య బృందం, సాయి శివశ్రవణ్ బృందం, గాత్ర అధ్యాపకురాలు కొల్లూరి వందన శిష్యబృందం ప్రదర్శించిన గాత్ర కచేరి వీనుల విందుగా సాగింది. రసరిషి కేంద్రం, హంపీ కన్నడ వర్సిటీ విద్యార్థుల సంగీత గానామృతం మైమరపించింది. వి.సత్యనారాయణ, జి.లక్ష్మయ్య, పి.సుబ్రమణ్యం, పి.గోవిందశెట్టి, మునిరత్నంను సత్కరించారు.

పీవీకి భారతరత్న గర్వకారణం

తిరుపతి కల్చరల్: మాజీ ప్రధాని పీవీ.నరసింహారావుకు భారత రత్న అందజేయడం బ్రాహ్మణ జాతికి గర్వకారణమని పలువురు వక్తలు కొనియాడారు. తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ దేశానికి అందించిన సేవలపై ఆ సంఘం కార్యదర్శి సీఆర్‌కే.శేషగిరిరావు, తిరుపతి ఫిలిం సొసైటీ ప్రతినిధి అక్కరాజు శమంతకమణి, బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు భాగవతుల జయలక్ష్మి, దూబగుంట రామకృష్ణ, చిగోరా ఆధ్యాత్మిక సేవా సంఘం అధ్యక్షుడు చిత్రపు హనుమంతరావు, రిటైర్డ్ జడ్జి ఎస్ఎస్. కుమారస్వామి, రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో కామేశ్వర రావు, సుబ్బారావు, పీఆర్ఎల్.కుమార్, వెంకట గాయత్రి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



మాజీ ప్రధానికి నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు

మూలస్థానమ్మ ఆలయ అలంకార మండపానికి శంకుస్థాపన



మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అమ్మవారి ఆలయ అలంకార మండప నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో రామకృష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు వందేళ్ల చరిత్రలో నిలిచేలా అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రూ.1.20 కోట్లతో ఆరువేటి మండపం, గుడితోట ప్రహరీ, అలంకార మండపం నిర్మాణానికి చర్యలు తీసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. సుమారు రూ.10 కోట్ల టీటీడీ, దేవదాయశాఖ నిధులతోపాటు భక్తుల విరాళాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ మునిరామిరెడ్డిని హర్షిత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.

మహిళ అవయవాల దానం



హరిత (ఫైల్)

రామచంద్రాపురం: మండలంలోని కమ్మపల్లికి చెందిన హరిత (36) ప్రమాదానికి గురై బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆమె కుటుంబ సభ్యులు అవయవ దానం చేశారు. హరిత తిరుపతిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో టీచరుగా పని చేస్తున్నారు. ఈ నెల 12న బైక్‌లో వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. ఆమెను స్విమ్స్‌లో చేర్పించారు. బుధవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ చినబాబు, నీలకంఠ చౌదరి అక్కడికి చేరుకుని హరిత కుటుంబ సభ్యులను అవయవ దానానికి ఒప్పించారు. దీంతో హరిత కళ్లు, కిడ్నీలను వైద్యులు సేకరించారు. హరిత భర్త మురళీ మోహన్ ఏడాది క్రితం మృతి చెందారు. ఆమెకు పిల్లలు జీవన్ సాయి, భాషిత ఉన్నారు.

సంగీతాభ్యసనలో సాంకేతికత కీలకం

తిరుపతి కల్చరల్: సంగీతాభ్యసనలో సాంకేతికత ఎంతో కీలకంగా మారిందని, విద్యార్థులు దీన్ని అందిపుచ్చుకుని సాధన చేయాలని కర్ణాటకలోని రసరిషి అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ డాక్టర్ నందకుమార్ పిలుపునిచ్చారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో కళావైభవం పేరుతో చేపడుతున్న దక్షిణ భారత సంగీత, నృత్యోత్సవాలు గురువారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. సంగీత విద్యలో టెక్నాలజీ పాత్ర అనే అంశంపై రసరిషి అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ డాక్టర్ నందకుమార్ అధ్యక్షతన బృంద చర్చ నిర్వహించారు. ఇందులో హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీ డాక్టర్ రాధ సారంగపాణి మాట్లాడుతూ సంగీత అధ్యయనంలో టెక్నాలజీ ఆవశ్యకతను వివరించారు. మహిళా వర్సిటీ చెందిన డాక్టర్ శైలేశ్వరి మాట్లాడుతూ సంగీత విద్యను అభ్యసించడంలో వివిధ సాంకేతిక పద్ధతులను ఉదాహరణలతో వివరించారు. జాతీయ సంస్కృత వర్సిటీకి చెందిన డాక్టర్ వైజర్సు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వయంప్రభ ప్రాజెక్టు సంగీత విద్యను అభ్యసించడానికి ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ముఖ్య గణాంకాధికారి, కళాశాల ప్రత్యేకాధికారి శేష శైలేంద్ర, డీఈవో ఎం.భాస్కర్‌రెడ్డి, ఫెడరల్ బ్యాంకు డెప్యూటీ ఉపాధ్యక్షురాలు స్వాతి ప్రియ, చీఫ్ మేనేజర్ విజయభాస్కర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా ముద్దుబాల, సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



సేవాలాల్ జయంతి సందర్భంగా హోమం, పూజలు చేస్తున్న గణపతి స్వామి, గిరిజన బంజారా పెద్దలు, ప్రతినిధులు,



గణపతి స్వామి మహరాజ్‌కు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మఠం స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు

తిరుపతి కల్చరల్: గిరిజన బంజారా రాష్ట్ర అధ్యక్షుడు మూడే హరిచౌహాన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం హథీరాంజీ మఠంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమం, పూజలు, బంజార కార్యక్రమాలు చేపట్టారు. బంజారా సంప్రదాయ కోలాటాలు, నృత్యాలు ప్రదర్శించారు. హథీరాంజీ మఠం స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ సేవా ఘట్‌లోనున్న మహరాజ్‌కు పట్టువస్త్రాలు సమర్పించారు. హరిచౌహాన్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి రోజును రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి బంజారాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్, గణపతిస్వామి మహరాజ్, శివకుమార్ నాయక్, వెంకటరమణ నాయక్, బాలు నాయక్, స్వామి నాయక్, చంద్రశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు వరం.. వాహన మిత్ర



చిత్తూరు రోడ్డులోని ఆటో స్టాండ్

- మండలంలో 210 మంది లబ్ధిదారులు
- ఏడాదికి ఒక్కొక్కరికి రూ.10 వేల లబ్ధి
- గతంలో తమను ఎవరూ గుర్తించలేదంటున్న ఆటో డ్రైవర్లు

పాకాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన వాహనమిత్ర పథకం ఆటో డ్రైవర్ల పాలిట వరంగా మారింది. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన ప్రతిఒక్క ఆటో డ్రైవర్‌కూ ఏడాదికి రూ.10 వేల చొప్పున అందజేస్తున్నారు. అర్హతే ప్రామాణికంగా పథకం మంజూరు చేస్తుండడంతో ఆటో డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ నాయకుడూ తమను గుర్తించలేదని, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరూ తమ కష్టాన్ని చూసి ఆర్థిక సాయం అందిస్తున్నారని చెబుతున్నారు. మండల వ్యాప్తంగా 210 మంది ఆటో డ్రైవర్లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. వారికి ప్రతి ఏటా రూ.21 లక్షలను ప్రభుత్వం అందజేస్తోంది.



ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలోని అంబేడ్కర్ బహుజన ఆటో స్టాండ్

సాయం అందించడం గొప్ప విషయం



ఆటో డ్రైవర్ల కష్టాలను గుర్తించి ప్రతి ఏటా రూ.10 వేల సాయం అందించడం గొప్ప విషయం. గతంలో ప్రభుత్వాలు కనీసం ఆటో డ్రైవర్లు ఉన్నారా, లేరా అని పట్టించుకున్న పరిస్థితులు లేవు. ఈ పథకాన్ని జగనన్న ప్రవేశ పెట్టి ఆటో డ్రైవర్ల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగనన్నే ముఖ్యమంత్రి కావాలి.

– టి.సత్యనారాయణ, ఊట్లవారిపల్లి, పాకాల మండలం

సరైన రీతిలో ఉపయోగిస్తున్నాను



ముఖ్యమంత్రి జగనన్న వాహనమిత్ర ద్వారా అందిస్తున్న రూ.10 వేలను సరైన రీతిలో ఉపయోగిస్తున్నాను. ప్రతి ఏటా క్రమం తప్పకుండా నగదు బ్యాంకు ఖాతాకు జమ అవుతోంది. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరం. ఆటో డ్రైవర్ల కష్టాన్ని గుర్తించి తగిన రీతిలో సహాయాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.

– కె.మోహన్, అడుసుపల్లి, పాకాల మండలం

నిజంగా మంచి పథకం



ఇప్పటి వరకు ఇలాంటి పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి లేడు. ఇక రారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఆటో డ్రైవర్లను పట్టించుకోలేదు. ఎవరి సిఫార్సు లేకుండానే నాకు పథకం మంజూరైంది. సమయానికి బ్యాంకు ఖాతాకు డబ్బులు పడుతున్నాయి. నా మద్దతు జగనన్న ప్రభుత్వానికి ఉంటుంది.

– టి.వెంకటస్వామి, తలారిపల్లి, పాకాల మండలం

జగనన్నకు రుణపడి ఉంటాం



ఉచితంగా రూ.10 వేలు ఇస్తానంటే నమ్మలేదు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జగనన్న వాహన మిత్ర పథకాన్ని అమలుచేశారు. ఎక్కడా పెండింగ్ లేకండా ఆర్థిక సాయం అందజేస్తున్నారు. జగనన్న అందించే ఈ నగదును ఆటోకు వచ్చే చిన్నచిన్న రిపేర్లకు వాడుతున్నాను. వాహనమిత్ర పథకం ఆటో డ్రైవర్లకు ఆసరాగా నిలుస్తోంది.

– బి.నాగరాజు, చిన్నగోర్పాడు, పాకాల మండలం

క్లుప్తంగా

నేడు జగనన్నకు చెబుదాం

పాకాల : స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో జిల్లా కలెక్టర్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మృతురాలికి నివాళి



భారతికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని గంగిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచి కపిలేశ్వరరెడ్డి భార్య భారతి (60) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గ్రామానికి చేరుకుని ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, నెన్నూరు డివిజన్ అధ్యక్షులు భాస్కర్, బాబుయాదవ్, ఎంపీటీసీ మునీంద్రబాబు, సర్పంచి భారతి, నాయకులు శేషాద్రిరెడ్డి, మురళి తదితరులు ఉన్నారు.

ఈఎస్ఐ వైద్య శిబిరానికి విశేష స్పందన

తిరుపతి రూరల్: తిరుపతి నగరంలోని ఈఎస్ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో టీటీడీ అగరుబత్తి తయారీ కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈఎస్ఐ కార్పొరేషన్ 73వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో 110కి పైగా ఈఎస్ఐ కార్డుదారులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఆర్ఎంవో డాక్టర్లు ఏవీఎస్ ప్రసాద్, చందన, అస్టిన్‌రాజు, స్వప్నమంజరి పాల్గొన్నారు.

మహిళ అవయవాల దానం



హరిత (ఫైల్)

రామచంద్రాపురం: మండలంలోని కమ్మపల్లికి చెందిన హరిత (36) ప్రమాదానికి గురై బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆమె కుటుంబ సభ్యులు అవయవ దానం చేశారు. హరిత తిరుపతిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో టీచరుగా పని చేస్తున్నారు. ఈ నెల 12న బైక్‌లో వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. ఆమెను స్విమ్స్‌లో చేర్పించారు. బుధవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ చినబాబు, నీలకంఠ చౌదరి అక్కడికి చేరుకుని హరిత కుటుంబ సభ్యులను అవయవ దానానికి ఒప్పించారు. దీంతో హరిత కళ్లు, కిడ్నీలను వైద్యులు సేకరించారు. హరిత భర్త మురళీ మోహన్ ఏడాది క్రితం మృతి చెందారు. ఆమెకు పిల్లలు జీవన్ సాయి, భాషిత ఉన్నారు.

పురుగుల మందు తాగిన మహిళ మృతి

చంద్రగిరి: కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగిన మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఎస్ఐ అనిత కథనం మేరకు.. తొండవాడ పంచాయతీ అగ్రహారంలో ఉంటున్న వెంకటరావు, కృష్ణవేణి(40) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కృష్ణవేణి కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి నొప్పి తీవ్రం కావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను 108లో తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి సోదరుడు అంకరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రుయాకు వీల్ చైర్లు వితరణ



తిరుపతి తుడా: రుయా ఆస్పత్రికి వచ్చే పేద రోగుల సౌకర్యార్థం ఏపీఎంఎస్ఐడీసీ తిరుపతి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లక్ష్మీపతి రెడ్డి తన తండ్రి జయరామిరెడ్డి జ్ఞాపకార్థం రూ.లక్ష విలువైన 10 వీల్ చైర్లు వితరణ చేశారు. వాటిని రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభుకు అందజేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు మాట్లాడుతూ రుయా ఆస్పత్రికి రోజూ వందల సంఖ్యలో రోగులు వస్తుంటారని తెలిపారు. అత్యవసర విభాగం వద్ద రోగులకు వీల్ చైర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రుయాలో వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మానాయక్, ఏడీ రత్నరాజు, డిప్యూటీ ఆర్ఎంవో రవికుమార్, కార్యాలయ సిబ్బంది రాజా, వరప్రసాద్, ఉమామహేశ్వర రావు, చిరంజీవి, ప్రకాష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

తిరుచానూరు(చంద్రగిరి): మహిళలు స్వశక్తితో ఎదగాలని డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, జిల్లా మేనేజర్ ఫర్హానా తెలిపారు. తిరుచానూరు రోడ్డులోని మహిళా ప్రాంగణంలో గురువారం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద మహిళలకు టైలరింగ్‌పై ఇస్తున్న శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ మహిళలు స్వయంకృషితో ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. వాటిని దృష్టిలో పెట్టుకుని ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. అలాగే ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కోర్సుల్లో భాగంగా డ్రైవింగ్, బ్యూటీషియన్ కోర్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి లోకనాథం పాల్గొన్నారు.

మఠం భూమిలో ఆక్రమణల తొలగింపు

తిరుపతి కల్చరల్: తుమ్మలగుంటలోని హథీరాంజీ మఠం భూమిలోని అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలను మఠం ఫిట్ పర్సన్ కె.రమేష్ నాయుడు సూచనల మేరకు రెవెన్యూ అధికారులు గురువారం తొలగించారు. తిరుపతి ఆర్డీవో నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ మహబూబ్ చాంద్, మఠం సిబ్బంది సీతారామయ్య, మునివెంకటేష్, మధు పాల్గొన్నారు.

మూలస్థానమ్మ ఆలయ అలంకార మండపానికి శంకుస్థాపన

చంద్రగిరి: గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అమ్మవారి ఆలయ అలంకార మండప నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో రామకృష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు వందేళ్ల చరిత్రలో నిలిచేలా అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రూ.1.20 కోట్లతో ఆరువేటి మండపం, గుడితోట ప్రహరీ, అలంకార మండపం నిర్మాణానికి చర్యలు తీసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. సుమారు రూ.10 కోట్ల టీటీడీ, దేవదాయశాఖ నిధులతోపాటు భక్తుల విరాళాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ మునిరామిరెడ్డిని హర్షిత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.



మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

నెన్నూరులో గడప గడపకూ మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని నెన్నూరు పంచాయతీ పాతకందులవారిపల్లి, నెన్నూరు, ఐఏవై కాలనీ, నెన్నూరు హరిజనవాడలో గురువారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను అందజేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, నాయకులు గిరిధర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చిట్టిబాబు నాయుడు, గణపతిరెడ్డి, యోగానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, దినేష్, రాజేష్, యశ్వంత్, భాస్కర్ రాయల్, మురళి, ముక్కోటి, ప్రతాప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాత్ర-2 చిత్రానికి పెరుగుతున్న ఆదరణ

చంద్రగిరి: దివంగత సీఎం వైఎస్సార్ మరణానంతరం రాష్ట్రంలో జరిగిన ఘటనల ఆధారంగా దర్శకుడు మహి వి రాఘవ తెరకెక్కించిన యాత్ర-2 చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఆదరణ పెరుగుతోంది. గత వారం రోజులుగా చంద్రగిరిలోని ఎస్వీ సినిమాస్ థియేటర్ హౌస్‌ఫుల్‌తో నడుస్తోంది. గురువారం ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించారు. వైఎస్సార్ హెలికాప్టర్‌లో మరణించిన తర్వాత ఆయన కుటుంబం పడిన కష్టాలను కళ్లకు కట్టినట్లు చూపించడంతో మహిళా ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆయనపై చేసిన కుట్రలు, వాటిని ఆయన ఎలా ఛేదించి ప్రజా నాయకుడిగా ఎదిగారో బాగా చూపించారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే అసలైన రాజకీయమని సీఎం జగన్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉందన్నారు. జరిగిన యాదార్థ ఘటనలను ప్రేక్షకులను ఆదరించే విధంగా తెరకెక్కించిన సినిమా యూనిట్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు.



యాత్ర-2 చిత్రాన్ని వీక్షిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని గురువారం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, జార్ఖండ్ గవర్నర్ సిపి.రాధాకృష్ణన్ వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ఏఈవో రమేష్, సూరింటెండెంట్ మధు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా అధికారులు తీర్థ ప్రసాదాలతో సత్కరించారు. జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్‌ను బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.



అమ్మవారి ఆలయం వద్ద ఎంపీ గురుమూర్తి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

ప్రజా సంక్షేమం జగనన్నకే సాధ్యం



పల్లెబాటలో పాల్గొన్న చెవిరెడ్డి మంజుల

భాకరాపేట : ప్రజా సంక్షేమం జగనన్నకే సాధ్యమని చెవిరెడ్డి మంజుల తెలిపారు. ఆమె గురువారం ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీ పార్టీ అధ్యక్షుడు హరినాథరెడ్డి ఆధ్వర్యంలో పల్లెబాట చేపట్టారు. గడప గడపకూ వెళ్లి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అలాగే జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మారుమూల మండలం ఎర్రావారిపాళెం అభివృద్ధికి కృషి చేసిన చెవిరెడ్డి కుటుంబాన్ని ఆదరించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎంపీపీ రెడ్డెమ్మ, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, సర్పంచ్ దేవేంద్ర, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, తలకోన బోర్డు మెంబర్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

కళా వైభవం.. సంగీత, నృత్యోత్సవం



మోహినీ అట్టంను ప్రదర్శిస్తున్న కేరళ కళాకారులు

తిరుపతి కల్చరల్: దక్షిణ భారత సంగీత, నృత్యోత్సవాల్లో భాగంగా రెండో రోజు మహతిలో కళాకారులు ప్రదర్శించిన సంగీత, నృత్యాభినయాలు కళా వైభవోత్సవాన్ని ఆవిష్కరించాయి. చెన్నై డాక్టర్ జె.జయలలిత మ్యూజిక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు నాదస్వరం, వీణ, వయోలిన్, మృదంగం, కంజీరా వంటి వాయిద్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. కేరళ త్రిసూర్‌కు చెందిన కౌస్తుభం డ్యాన్స్ అకాడమీ కళాకారుల మోహినీ అట్టం ఆకట్టుకుంది. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల మృదంగ విభాగాధిపతి ఎం.సుధాకర్ శిష్య బృందం లయ విన్యాసం శ్రవణానందకరంగా సాగింది. కళాశాల గాత్ర విభాగాధిపతి శబరి గిరీష్ శిష్య బృందం, సాయి శివశ్రవణ్ బృందం, గాత్ర అధ్యాపకురాలు కొల్లూరి వందన శిష్యబృందం ప్రదర్శించిన గాత్ర కచేరి వీనుల విందుగా సాగింది. రసరిషి కేంద్రం, హంపీ కన్నడ వర్సిటీ విద్యార్థుల సంగీత గానామృతం మైమరపించింది. వి.సత్యనారాయణ, జి.లక్ష్మయ్య, పి.సుబ్రమణ్యం, పి.గోవిందశెట్టి, మునిరత్నంను సత్కరించారు.



కళాకారుల భక్త ప్రహ్లాద యక్షగాన నృత్యం

ముస్లింలు ఓటు హక్కు పొందాలి

తిరుపతి కల్చరల్: తిరుపతి ప్రాంతంలోని ముస్లింలు అందరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని ముస్లిం జేఏసీ నేత కేఎస్.ముర్తూజా పిలుపునిచ్చారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తిరుపతిలోని మసీదు ప్రాంతాల్లో తాము చేపట్టిన పర్యటనలో ఓటు హక్కు అర్హత ఉన్న చాలా మంది ఇంకా పేర్లు నమోదు చేసుకోలేదని తెలిసిందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తిరుపతి ప్రాంతంలోని ముస్లింలు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు ఇంకా సమయం ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతులు, యువకులు ఈ -సేవ కేంద్రాల్లో, ఫారం-6 లేదా, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో అబ్దుల్ మజీద్ పటేల్, ఎస్.ఇస్మాయిల్, రఫీ, ఎస్.జావిద్, హరుణ్ బాషా, జాఫర్‌బాషా, అమీర్ బాషా, షాధిక్, షఫీ, షరీఫ్ పాల్గొన్నారు.

రేపు స్టాటిస్టికల్ డేటా సైన్స్ భవనం ప్రారంభం

తిరుపతి కల్చరల్: నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో పద్మావతి మహిళా వర్సిటీ వద్ద ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబులిటీ అండ్ స్టాటిస్టికల్ డేటా సైన్స్ సెంటర్ భవనాన్ని ఈ నెల 17వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ఐఎస్‌పీఎస్ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తమ సంస్థ ద్వారా టీటీడీలో సుదర్శనం టోకెన్లు మంజూరుతో పాటు క్యూలైన్ల ప్రతిపాదన అమలుకు సహకారం అందించామని వెల్లడించారు. నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా విద్య వ్యవస్థలో డేటా సైన్స్ అనివార్యమన్నారు. ఈ పరిస్థితుల్లో నూతన అప్లికేషన్స్‌ను నేర్పించాలనే ఉద్దేశంతో ఈ సెంటర్‌ను ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా పీజీ డిప్లొమా, ఎమ్మెస్సీ, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు కూడా పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ కోర్సులను అందుబాటులో ఉంచామని తెలిపారు. జూన్ నుంచి ప్రారంభమయ్యే ఈ కోర్సులను ఆసక్తి గల విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.